ఘనంగా పురాతన సిఎస్ఐ చర్చి తిరుణాల

ప్రజాశక్తి-కలసపాడు: కలసపాడులోని పురాతన సిఎస్ఐ (ఎస్‌పిజి) 'పరిపే తురు- పరిపోలు' చర్చి వార్షికోత్సవం (తిరుణాల) బుధవారం వైభవంగా ముగిసింది. ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. బిషప్ కె.సంతోష్‌ప్రసన్నరావును ఊరేగింపుగా చర్చి వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరునాలకు వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దీపాల ఆరాధన, సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్క భజన కందుల రవి బృందం, యేసుకృప క్రైస్తవ నాటకం అలరించాయి. డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్‌రావు, ఎస్ఐ తిమోతి పర్యవేక్షణలో పోలీసులతో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ శైలజ, డాక్టర్ సాయితేజ వారి సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలందించారు. కమిటీ వారు సహకరించిన అందరికీ కృతజ్ఞత తెలియజేశారు.

జడ్‌పిలో బదిలీల బెంగ!

- 35 మంది సీనియర్ అసిస్టెంట్ల పోస్టింగ్స్‌పై నిరీక్షణ
- కలెక్టరేట్ నుంచి వారం రోజులుగా కదలని ఫైల్
- జోనల్ సీనియారిటీ ప్రభావంపై ఆందోళన

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పరిషత్ పరిధిలోని ప్రమోషనర్లలో ఆందోళన నెలకొంది. ప్రభుత్వం జిల్లాలోని 36 మండలాలకు గానూ 35 మండలాలకు చెందిన జిల్లా పరిషత్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ ఎంపి డిఒలుగా ప్రమోషన్లు కల్పించింది. సంబంధిత ప్రమోషన్ ఫైల్ రాష్ట్ర కేంద్రం నుంచి జిల్లా పరిషత్, కలెక్టర్ కార్యాలయాలకు చేరింది. జిల్లా పరిషత్ కార్యాలయం ప్రమోషనర్ల జాబితాను రూపొందించింది. నవంబర్ 27న కలెక్టర్ కార్యాలయానికి పంపించింది. వారం రోజులకుపైగా డిప్యూటీ ఎంపిడిఒ పోస్టింగుల జాబితా ఫైల్ క్లియరెన్స్ లభించలేదు. జిల్లాలోని 35 మండలాలకు చెందిన సీనియర్ అసిస్టెంట్లలో డిప్యూటీ ఎంపిడిఒ బాధ్యతలను స్వీకరించడంలో జోన్ పరిధిలోని జిల్లాలతో వెనుకబడితే జోనల్ తమ సీనియారిటీ దెబ్బతినే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రాయలసీమ జిల్లాలైన అన్నమయ్య, సత్యసాయి, చిత్తూరు, కర్నూలు జిల్లాలకు చెందిన కలెక్టర్లు ఆమోదం తెలపడంతో ఇక్కడి నుంచి డిప్యూటీ ఎంపిడిఒలుగా వెళ్లిన ప్రమోషనర్లు విధుల్లో చేరిపోయారు. కలెక్టర్ దగ్గర ఉన్న ఫైల్ క్లియరెన్స్ ఆలస్యమైతే తమ సీనియారిటీని కోల్పోవడంతోపాటు జీతభత్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందనే భయాందోళన వ్యక్తమవుతోంది. పదేళ్ల కిందటి సుదీర్ఘ నిరీక్షణ అనంతరం లభించిన ప్రమోషన్ పట్ల ఉత్సాహం కనుమరుగవుతోందనే వాదన వినిపిస్తోంది.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



అర్జీదారులతో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను పునఃపరిశీలన చేశామన్నారు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవని చెప్పారు. దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రెవెన్యూకు సంబంధించి గ్రామ స్థాయి రికార్డులతో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం జీరో స్థాయిలోకి వచ్చేలా ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీదారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్, భోజన సదుపాయాలను కల్పించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారానికి కలెక్టర్ చేస్తున్న కృషికి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఎడి మురళీ కృష్ణ, అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐలు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు అశోక్ కుమార్, శ్రవణ్ కుమార్‌రెడ్డి

'కీ' హోల్ బైపాస్ సర్జరీ విజయవంతం

- గుండె శస్త్ర చికిత్స నిపుణులు అశోక్ కుమార్, శ్రవణ్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని ఐటిఐ సమీపంలో ఉన్న వేదాంత ఆస్పత్రిలో చిన్న కోతతో 'కీ' హోల్ బైపాస్ సర్జరీ చేస్తున్నట్లు ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.అశోక్ కుమార్, డాక్టర్ ఎన్.శ్రవణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేదాంత ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు అనే పేషెంట్‌కు విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశామని చెప్పారు. గతంలో గుండె శస్త్ర చికిత్స అంటే స్టెర్నం మొత్తం కోతకు గురయ్యేదని తెలిపారు. ఇప్పుడు చాతి దగ్గర రెండున్నర అంగుళాలు మాత్రమే కోతకు గురవుతుందని చెప్పారు. దీని ద్వారా రోగి కేవలం మూడు రోజుల్లోనే డిశ్చార్జై ఇంటికి వెళ్ళవచ్చని పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్ రేటు తక్కువగా ఉంటుందని, నెల రోజుల్లోనే వారి పనులు వారు చేసుకోవచ్చని తెలిపారు. మహానగరాలకే పరిమితమైన ఈ ఆపరేషన్ ప్రస్తుతం కడప వేదాంత ఆస్పత్రిలో అందుబాటులో ఉందని చెప్పారు. గుండె ఆపరేషన్లు అవసరమైన వారు తమ ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ పూర్తవుతుందని పేర్కొన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. మహానగరాల్లో ఇలాంటి శస్త్ర చికిత్సలకు ఎక్కువ ఖర్చు అవుతుందని చెప్పారు. తాము తక్కువ ఖర్చుతోనే శస్త్ర చికిత్సలు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. పేషంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్లు నా గుండె ఆపరేషన్ విజయవంతంగా చేశారని తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది సేవలను మరువలేనని చెప్పారు. సమావేశంలో ప్రముఖ న్యూరో సర్జన్ నిపుణులు డాక్టర్ క్రాంతి కుమార్, కిడ్నీ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్.దినేష్ కుమార్‌రెడ్డి, ఆస్పత్రి సిఎఒ డాక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు.

కేసుల రాజీకి కృషి చేయాలి : జిల్లా జడ్జి

ప్రజాశక్తి-కడప

ఈ నెల 13వ తేదీన జరగబోయే లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. బుధవారం తన ఛాంబర్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని జిల్లా వ్యాప్తంగా మండల న్యాయ సేవా సమితి న్యాయమూర్తులతో వర్చువల్ పద్ధతిలో ఈ నెల 13వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి సమావేశం నిర్వహించారు. కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ చొరవచూపాలని సూచించారు. ఈ వర్చువల్ మీటింగ్‌లో కడప జిల్లా వ్యాప్తంగా మండల న్యాయ సేవా సమితి న్యాయమూర్తులు, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్.బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి యామిని

6న జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కడప అర్బన్ : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల ఆరవ తేదీ నిర్వహిస్తున్నట్లు సిఇఒ ఓబులమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద యం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని తెలిపారు.

లింగ వివక్షను విడనాడాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గోపవరం: లింగ వివక్షను విడనాడాలని ఎంపిడిఒ సురేష్‌బాబు అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో మన సమాజం, తల్లిదండ్రులు లింగవివక్ష చూపరాదు అనే కార్యక్రమాన్ని ఎపిఎం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లా డుతూ కుటుంబాల్లో ఆడ, మగ తేడాలు లేకుండా బాలబాలికలకు సమాన ప్రోత్సాహం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలల పెంపకం, విద్య, ఉపాధి అవకాశాల్లో ఎటువంటి వివక్షకు తావురాకుండా చూడడం సమాజ అభివృద్ధికి కీలకమన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఆడ, మగ ఇద్దరూ సమాన సామర్థ్యంతో ముందుకు సాగగ లరని గుర్తుచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ హసీనా, పంచా యతీ కార్యదర్శులు విజయ్‌కుమార్, వీరశేఖర్, 21 గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు భారీగా పాల్గొన్నారు.

సమస్యలపై అవగాహన పెంపొందించాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప: విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై అవగాహన పెంపొందించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచించారు. శంకరాపురంలోని ప్రభుత్వ బాలుర అంధుల పాఠశాలలో "విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం, న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లు ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ కృష్ణ కిషోర్, డిఇఒ షంషుద్దీన్, హెడ్మాస్టర్, పారా లీగల్ వాలంటీర్లు ఈశ్వరయ్య, శ్రీనివాసరావు, లక్ష్మీ భవాని, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట: ఈ నెల 31 నుండి జనవరి 4, వరకు వైజాగ్‌లో ఐదురోజుల పాటు జరగబోయే సిఐటియు అఖిల భారత18వ మహా సభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య అన్నారు. బుధ వారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బిజెపి అమలుచేయాలని చూస్తున్న లేబర్ కోడ్స్ వల్ల ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి కార్మిక చట్టాలలో మార్పులు చేసిం దని పేర్కొన్నారు. ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేయకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచటం దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమోదం తెలిపిందన్నారు. కనీస వేతనాలు జీతాలు పెంచాలని కార్మికులు, స్కీం వర్కర్లు కోరుతూ ఉంటే, పెంచకపోగా, కార్మికుల పని గంటలు పెంచ డంతో, వేతనాలు తగ్గిపోయాయన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పిఎఫ్, ఇఎస్ఐ గ్రా డ్యూటీ, నిర్వీర్యం అవుతుంద న్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మిక అనుకూల విధానాలు తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడి దారులకు అనుకూల విధనాలు అనుసరిస్తున్నారని, కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి మనగడలో లేవని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామసుబ్బయ్య, సుబ్బరాయుడు, సిద్దయ్య, వెం కటసుబ్బయ్య, అశోక్, సాయికుమార్, మహమ్మద్, జుబీర్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ

- 21న మైదుకూరులో జిల్లా కౌన్సిల్ సమావేశం
- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి-కడప అర్బన్

అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, అందులో భాగంగానే ఈ నెల 21న మైదుకూరులో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాలకులు చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. పాలకుల వైఖరి వల్లే ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వ హయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. రివర్స్ పిఆర్సీ, ఆర్థిక బకాయిలు, డిఎల చెల్లింపులు లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రభుత్వం అధికారంలోకొస్తే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని భావించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించారన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలను ఇచ్చారని, ఇప్పుడు హామీల అమలులో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా పాలన సాగిస్తామని ఆర్భాటంగా ప్రకటనలు చేసిన కూటమి నేతలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయచూస్తున్నారని విమర్శించారు. బోధనేతర కార్యక్రమాలలో ఉపాధ్యాయులను నిరంతరం భాగస్వాములను చేస్తూ బోధనకు దూరం చేస్తున్నారన్నారు. 12వ పిఆర్‌సిని అమలు చేసి మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న ప్రభుత్వం, పిఆర్‌సి గడువు ముగిసి రెండేళ్లు కావస్తున్నా కమిషన్‌ను నియమించకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డిఎలను సైతం సక్రమంగా చెల్లించక పోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను అధికారంలోకొచ్చిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామని ప్రకటించినా మాట నిలబెట్టుకో లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన్మరణ సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే దిశగా ఒక్క అడుగు కూడా పడలేదన్నారు. 2003 డిఎస్‌సి వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంలో జాప్యం సరికాదన్నారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకు కృషి చేయకపోవడం తగదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలనుకోవడం సరికాదన్నారు. 25 ఏళ్ల పైబడి బోధనలో ఉన్న ఉపాధ్యాయులకు ఇప్పుడు పెట్టి నిర్వహించాలనుకోవడం సహేతుకం కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యాహక్కు చట్టంలో సవరణకు కృషి చేయాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం జిల్లా, రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను వేదికగా చేసుకొని సమస్యలపై చర్చించి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. అందులో భాగంగానే డిసెంబర్ 21వ తేదీ మైదుకూరులో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని, ఈ సభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జి.వి.రమణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. విద్యారంగంపై, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి, ఉద్యమ కార్యాచరణను రూపొందించే ఈ సమావేశంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఈరి బాల జోజి, బి.ప్రసన్న లక్ష్మి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాదన విజయ్ కుమార్

'విద్యార్థుల భవిష్యత్తు కోసమే మెగా పేరెంట్స్ మీట్'

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - కడప

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల 5న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. ఈనెల 5వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న 3వ మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమ నిర్వహణపై డిఇఒ షంశుద్దీన్‌తో కలిసి బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీట్‌ను అత్యంత ప్రధాన్యతతో నిర్వహించనున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో వన్‌టువన్ సమావేశం నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థ్యం గురించి సంబంధిత క్లాస్ టీచర్ లేదా హెడ్‌మాస్టర్‌లతో పేరెంట్స్ చర్చిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత అన్న విషయాన్ని తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి చాలా వివరణాత్మకంగా ఆ విద్యార్థి 6 నెలల అభివృద్ధికి సంబంధించి హోలిస్టిక్ రిపోర్టుని అందిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

తయారు చేసిన ఆహార పదార్థాలను చూపుతున్న విద్యార్థులు

చదువుతోపాటు నైపుణ్యం సాధించాలి

ప్రజాశక్తి-కాశినాయన: విద్యార్థులకు విద్యతో పాటు మంచి నైపుణ్యంలో ప్రావీణ్యత సంపాదించాలని ఎంఇఒ సునీల్ తెలిపారు. బుధవారం బి.కోడూరు మండలంలోని కాసానగరంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆరో తరగతి నుండి పదవ తరగతివరకు చదువుతున్న విద్యార్థులు కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో మంచి ఆహార పదార్థాలు తయారు చేశారు. ఈ పదార్థాల ఉపయోగాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఒకేషనల్ కో-ఆర్డినేటర్ వంశీ, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీలత, ఒకేషనల్ ట్రైనర్ గురమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి : విసి

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో బిజినెస్ అండ్ మేనేజ్మెంట్ హెచ్‌ఒడి డాక్టర్ పి.సరిత ఆధ్వర్యంలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ప్రారంభపు రోజు నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా కృషి చేసి ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజ్మెంట్ స్కిల్స్ ప్రతి విద్యార్థి నేర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువైన సూచ నలు చేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ మాట్లాడారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు అతిధులు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లా అండ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ వై.సుబ్బరాయుడు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి.సుబ్బారెడ్డి, బిఒఎస్ చైర్మన్ డాక్టర్ గంగయ్య, అధ్యాపకులు టి.అనిల్ కుమార్, వి.వెంకటరమణ, పి.రాజశేఖర్ పి.సుధీర్ కుమార్, ఎస్.అబ్దుల్ గఫార్, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విసి రాజశేఖర్

రవీంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఎంసి వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి -కాశినాయన

బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం బద్వేల్‌లోని ఓ కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవీంద్రారెడ్డికి పదవి ఇచ్చినా ఇవ్వకపోయినా టిడిపి, కార్యకర్తల కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మండలంలో జ్యోతిక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని తెలిపారు. గంగన్నపల్లె చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు తెప్పించారని చెప్పారు. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ టిడిపి ఇన్‌ఛార్జి రితీస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతలు నాకు అప్పగించినందుకు రైతులకు అందుబాటులో ఉంటూ నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, నాపై నమ్మకం ఉంచిన నాయకులకు వారి నమ్మకాన్ని వృధా కాకుండా ప్రజల కోసం పాటుపడతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండా రామసుబ్బారెడ్డి సుంకె శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

6 నుంచి బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ 142వ వర్ధంతి పురస్కరించుకుని విశ్వవిద్యాలయ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ పర్యవేక్షణలో ఈ నెల 6వ తేదీ నుంచి 12 వరకు బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తేదీ ఉదయం 9 గంటలకు 6, 7, 8వ తరగతుల విద్యార్థులకు పద్య పఠనం, (వేమన, సుమతి శతకాలలోని 6 పద్యాలు) (ప్రతి శతకం నుంచి మూడు పద్యాలు ఉండాలి), 7న ఉదయం 9 గంటలకు 9, 10వ తరగతుల విద్యార్థులకు సి.పి.బ్రౌన్ జీవితం-సాహిత్యం' అనే అంశంపై వక్తృత్వం, 8న ఉదయం 9 గంటలకు 3, 4, 5వ తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనంలో నచ్చిన చిత్రం, 9న ఉదయం 9 గంటలకు డిగ్రీ కళాశాల విద్యార్థులకు ధారణ పరీక్షలో రామాయణ, భారత, భాగవతాలలోని విషయాలు, 10న ఉదయం 9 గంటలకు 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు కథా పూరణం, 11న ఉదయం 9 గంటలకు 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు క్విజ్‌లో కడప జిల్లాకు సంబంధించిన వైజ్ఞానిక అంశాలు, 12న సాయంత్రం 5 గంటలకు ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బి.మనోహర్

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్ కోరారు. స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాల కులు ముఖ్యంగా ప్రభుత్వ సంస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటిది అందుకు భిన్నంగా ప్రయివేటీకరణ చేస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్, ప్రయివేట్, పార్ట్నర్ షిప్ పేరుతో చేస్తామని చెప్పడం మంచిది కాదన్నారు. అలా చేస్తే పిల్లలకు చదువు కొరకరాని కోయ్యగా తయారవుతుందన్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రయివేటీకరణ ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థలను అభివృద్ధి చేసి, కొత్త సంస్థలను ప్రభుత్వ రూపంలో బాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పులివెందుల నాయకులు గఫూర్, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

12న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 12న చేపట్టిన కలెక్టరేట్ ఎదుట ఆందోళనను విజయ వంతం చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బిలక్ష్మీదేవి, ఆర్‌లక్ష్మీదేవి, పులివెందుల ప్రాజెక్టు కార్యదర్శి సలీమా కోరారు. స్థానిక గఫూర్ డ్రైవింగ్ స్కూల్‌లో బుధవారం వారు విలేక రులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు అనేక రకాల కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభు త్వంలో 42 రోజులపాటు పెద్ద ఎత్తున సమ్మె నిర్వహించామని గుర్తు చేశామ న్నారు. సమ్మె ఫలితంగా మినీ అంగన్వాడీలను మెయిన్ వర్కర్లుగా మార్చారని తెలిపారు. దహన సంస్కారాలకు డబ్బులు ఇచ్చే విధంగా జీవో వచ్చిందన్నారు. అంగన్వాడీ వర్కర్స్‌కు కనీసం రూ.26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. రాజకీయ వేధింపులను అరికట్టాలన్నారు. వేతనాల పెంపు తదితర సమస్యల మీద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రక్తదానం చేస్తున్న ఎస్ఐ హనుమంత్, యువత

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్): భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వర్ధంతి, సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ముఖ్యఅతిథులుగా సూపరింటెండెంట్ సుజాత, ఎస్‌టిఐ తిరుపతి స్వామి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వరుణ్‌కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పాల్గొ న్నారు. మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ హనుమంత్ రక్తదానం చేశారు. యువత బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో వ్యవసాయ కార్మిక సంఘాలు నాయకులు గుర్రం డేవిడ్ రాజ్, సిఐటియు కార్యదర్శి సాల్మన్, నాయకులు రాఘవ, అంబే ద్కర్ సేన సమితి సంపత్, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేకల శేఖర్, హ్యూమన్ రైట్స్ వెంకటన్న, ప్రసాద్, మహేష్, విద్యార్థులు రక్తదానం చేశారు.

7న ఐటిఐలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - ముద్దనూరు : తాడిపత్రి రహదారిలోని జిసి రంగారెడ్డి మెమోరియల్ ప్రయివేట్ లిమిటెడ్ ఐటిఐలో ఈనెల 7న ఉదయం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు ప్రిన్సిపల్ సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిఐ కరస్పాండెంట్ వెంకట భగవత్ రంగారెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బారావు యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు హోలిస్టిక్ ఆస్పత్రి గుండె, ఎముకలు, కీళ్లు, సాధారణ, అత్యవసర విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ వర్మ, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ హరీష్ బాబు, జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ జి.నాగశేఖర్ రెడ్డి, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ సుహైల్ అహ్మద్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - వల్లూరు

కడప–తాడిపత్రి జాతీయ రహదారి గోటూరు బ్రిడ్జి వద్ద బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు అందించిన వివరాల మేరకు.. గోటూరు ఓల్డ్ టోల్గేట్ దగ్గర కడప నుంచి కమలాపురానికి పని నిమిత్తం వెళుతున్న భార్యాభర్త ద్విచక్ర వాహనాన్ని పుల్లారెడ్డిపేట నుంచి కడపకు వెళ్తున్న ఆటో ఢీకొంది. భార్యాభర్తకు తీవ్ర గాయాలయ్యాయి. కొప్పోలు నుంచి కడపకు వెళ్తున్న ద్విచక్ర వాహన దారుడు గోటూరు పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న క్రేన్‌ను ఢీకొనడంతో స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించారు.

ఆటోను ఢీకొన్న ఇన్నోవా : కూలీలకు గాయాలు

మైదుకూరు రూరల్ : మైదుకూరు బైపాస్ వద్ద బుధవారం సాయంత్రం కూలీల ఆటోను ఢీకొన్న ఇన్నోవా కారు ప్రమాదంలో 10మంది కూలీలు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషయమంగా ఉంది. మండంలోని నడిపెన్న కొట్టాల గ్రామానికి చెందిన కూలీలు ఖాజీపేట మండలంలోని పనులకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కూలీ ఆటోను వెనుక వైపు నుంచి ఇన్నోవా కారు ఢీకొంది. ఆటో నుజ్జునుజ్జు అయింది. వెంటనే స్థానికులు, అటుగా వెళుతున్న ప్రయాణికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108వాహనంలో మైదుకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని కడప రిమ్స్‌కు తరలించారు.

టి.ఒ.పల్లెలో పారిశుధ్యం.. అధ్వానం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని టిఒ పల్లె (తప్పెట ఓబాయిపల్లె)లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. మురుగునీరు రోడ్ల పైన దర్శనమిస్తోంది. డ్రెయినేజీ కాలువలు అందుబాటులో లేకపోవడం, ఉన్నవి కూడా సరైన నిర్వహణ లేకపోవడంతో మురుగు నీరు అంతా రోడ్లపైన పారుతోంది. ప్రధాన రహదారి వెంబడి ఉన్న మురుగు కాలువలో నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. దోమలు వృద్ధి చెందుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. కొంతమంది ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థ నీరు రోడ్లపైకి వదులుతున్నారు. వర్షం పడినప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మురుగునీరు అధికంగా ఇళ్ల చుట్టూ నిల్వ ఉండడంతో దోమలు అధికంగా వృద్ధి చెందుతున్నాయి. తద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రజలకు అవగాహన కల్పించి మురుగునీటి గుంతలు ఏర్పాటు చేసుకునేలా చూడాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అటు పంచాయతీ అధికారులు, ఇటు ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రధాన రహదారుల వెంబడి మురుగునీరు, వర్షపు నీరు దుర్గంధంతో పారుతోంది.

టిఒ పల్లెలో పారుతున్న మురుగునీరు

ప్రజలకు ఇబ్బందులు జరగకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని టిఒ పల్లె ప్రజలు కోరుతున్నారు.

సాగర్ పెండింగ్ పనులు పూర్తిచేయాలి : సిపిఎం

బ్రహ్మంసాగర్‌పై పెండిగ్ పనులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంసాగర్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. పర్యాటక ప్రాంతంతా తీర్చిదిద్దాలని సూచించారు. ఆ మేరకు సిపిఎం మండల కమిటీ సభ్యులు బుధవారం బ్రహ్మంసాగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్, పార్టీ మండల కార్యదర్శి జి.సునీల్ కుమార్ మాట్లాడుతూ లీకేజీ పనులను నాసిరకంగా చేసి, అప్పజెప్పిన పనులను పూర్తి చేయకుండానే బిల్లులు తీసుకున్న మెగా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్ల క్రితం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌లో 12 టిఎంసిల నీరు రాగానే రిజర్వాయర్‌కు పెద్ద ఎత్తున లీకేజీలయ్యాయని, వాటిని అరికట్టి భవిష్యత్తులో రాకుండా చూడడం కోసం రూ.42 కోట్లతో నిర్మాణ పనులను మెగా కంపెనీకి అప్పజెప్పారని తెలిపారు. అదే విధంగా బ్రహ్మంసాగర్ మీద చేయాల్సిన పనులను నాసిరకంగా చేసిం దన్నారు. ఈ ఫలితంగానే మళ్లీ లీకేజీలు ఏర్పడ్డాయని విమర్శించారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం ఉందన్నారు. 5 టీఎంసీల నీరు రాగానే గతంలో ఎక్కడైతే లీకేజీలు వచ్చాయో మళ్లీ అక్కడే పెద్ద ఎత్తున లీకేజీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. సమస్యలను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, అజయ్‌కుమార్, నాయకులు ఎద్దు రాహుల్, అరవింద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం : ఎంపీ

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎస్‌సిఎస్‌ఆర్ కల్యాణమండపంలో బుధవారం నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోలీసులను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, కూటమి నాయకులు అభివృద్ధి కన్నా క్రైమ్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని విమర్శించారు. కూటమి సర్కార్ అన్ని వర్గాలకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గూండాలు దౌర్జన్యం చేశారన్నారు. పోలీసులు బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం నీచ సంస్కృతి అంటూ పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి జెండా ఎగురవేస్తామన్నారు. ఈ విజయంతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి రావాలన్నారు. కమిటీల ఎంపిక విషయంలో ప్రతి నాయకుడూ, కార్యకర్తా ఎంతో కష్టపడి, ఇష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్ రెడ్డి, మున్సిపల్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, తొండూరు ఇన్‌ఛార్జి మదన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసిపి ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకుమచ్చ తెగులు నివారిస్తే అధిక దిగుబడులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

అరటిలో సిగతోక ఆకుమచ్చ తెగులు నివారిస్తే అధిక దిగుబడులు సాధ్యమని పులివెందుల అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శిరీషా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గురిజాల, బలపనూరు గ్రామాలలో అరటిలో సిగతోక ఆకుమచ్చ తెగులుపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ మండలంలో 3,150 ఎకరాల్లో అరటి సాగులో ఉందన్నారు. సిగతోక తెగులు డిసెంబర్‌లో ఎక్కువ చలి తీవ్రత కారణంగా గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఎక్కువగా వ్యాప్తి అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ తెగులు సోకితే పెరుగుదల మందగించి, దిగుబడితోపాటు కాయలు సైజు తగ్గిపోతాయన్నారు. అరటికాయ పక్వానికి రాకముందే కాయలు మాగుతాయని పేర్కొన్నారు. సరైన సస్యరక్షణ చేపడితే తెగులును నివారించవచ్చన్నారు. ఉద్యానశాఖలో అమలువుతున్న పథకాల గురుంచి జిల్లా ఉద్యానశాఖ అధికారి సతీష్ వివరించారు, ఏపీఎంఐపి పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు డ్రిప్పు పరికరాలను త్వరగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మల్లేశ్వరరెడ్డి, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముద్దనూరు : వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంభించి పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు శ్రీవల్లి, కృష్ణప్రియ సూచించారు. కొత్తపల్లె రైతు సేవా కేంద్రంలో బుధవారం ఎడిఎ రామ్మోహన్‌రెడ్డి, ఎఒ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వ్యవసాయ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. పంట బీమా రైతులకు ధీమా అన్నారు. నల్లబల్లె గ్రామంలో కొత్త రకం శనగ పంట ఎన్‌బిజి 1267, ఎన్‌బిజి 452 రకం పంటను పరిశీలించి, తగు సూచనలు చేశారు. శాస్త్రవేత్త శిల్పకళ, రైతులు మోహన్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రుణాలపై బ్యాంకర్లతో ఎపిఎం చర్చ

వేముల : మహిళా సంఘాలకు రుణాల విష యమై వెలుగు ఎపిఎం ఆంజనేయులు బుధ వారం మండలంలోని బ్యాంకర్లతో చర్చిం చారు. వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం స్వయం సహా యక సంఘాలకు రుణాలు మంజూరు వేగ వంతం చేయాలని కోరారు. రుణాలు మం జూరైన వెంటనే సంబంధిత సభ్యుల ఖాతాలకు బదిలీ చేసి గ్రౌండ్లింగ్ చేయాల్సిందిగా కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న జీవనో పాదులను వీడియోల ద్వారా ఫోటో క్యాప్చరింగ్ జియో టాకింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి డ్వాక్రా మహిళా తీసుకున్న రుణాలు సద్విని యోగం చేసుకొని స్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేసుకొని మె రుగైన ఆదాయం పొందాలన్నారు. కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు నాగేశ్వరి, జ్యోతి, జైపాల్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి గ్రామోత్సవంలో ప్రముఖులు

ప్రజాశక్తి - వేంపల్లె

వాసవి కల్యాణ మండపంలో బుధవారం నిర్వ హించిన అయ్యప్ప స్వామి గ్రామోత్సవానికి ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, బిటెక్ తనయుడు మారెడ్డి రాంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప స్వామి భజన బృందం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథులకు, టిడిపి నేతలు రామిరెడ్డి, రామ మునిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్‌ను ఘనంగా సత్కరించారు.

పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల : వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలని డిఎస్‌పి వెంకటేశ్వరరావు పోలీసులకు సూచిం చారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన పరిశీలించారు. స్టేషన్ పరిసరాల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. బాధితుల సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్క రించాలని ఆదేశించారు. మహిళల భద్రత, హక్కుల గురించి అవగాహన పెంచేలా కార్య క్రమాలను నిర్వహిం చాలన్నారు. అనంతరం పోలీసుస్టేషన్ రికార్డులు, సీడీ ఫైళ్లను తనిఖీ చేశారు. స్థానిక సిబ్బంది పనితీరును ప్రశంసించారు. సిఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగమురళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIIth Addl. DISTRICT JUDGE : KADAPA

M.V.O.P.No. 512/2024

Y. Rajasekhar Reddy and Others. ...Petitioners

Vs

Vallepu Sanjeeva Rayudu and Others. ...Respondents

1. Vallepu Sanjeeva Rayudu, S/o Pedda Sajeeva Rayudu, Hindu, aged about 47 years, APSRTC, Bus Driver, bearing No.AP29-2-1320, R/o D.No. 4/63, Indira Nagar, Duvvur (M) & Post, Kadapa District. ...Respondent No.1

నోటీసు

మహారాజశ్రీ పై కోర్టు నందు మొదటి ప్రతివాది అయిన మీ పై పిటీషనర్స్ దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు నందు మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల రాజశ్రీ పై కోర్టు నందు 09.12.2025 వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించెదరు.

//By Order of the Court//

I. RAJA

Advocate, Kadapa.

DOCUMENT MISSINGS

Document misplaced in journey or Xerox Center. Document no 2820/1997. P.Khasim khan D.No.42/477/5/2, Bhagya Nagar Colony, Kadapa-516002

చాపాడు రేషన్ షాప్ సీజ్

చాపాడు : మండల కేంద్రమైన చాపాడు రేషన్ షాపును బుధ వారం విజిలెన్స్ అధి.కా రులు, సివిల్ సప్లైస్ అధి కారులు సీజ్ చేశారు. సివిల్ సప్లైస్ డిటి శివప్రసాద్ అం దించిన వివరాల ప్రకారం.. చాపాడు రేషన్ షాపును తనిఖీ చేయగా 15కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తిం చామన్నారు. సూచిక బోర్డులు, ఇతర నిబం ధనలు కూడా పాటిం చక పోవడంతో 6ఏ కేసు నమోదు చేశామన్నారు. రేషన్ షాపులో అందుబాటులో ఉన్న బియ్యం నిల్వలను సం బంధిత విఆర్ఓకు అప్ప గించామని ఆయన తెలిపారు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 156/2021

గాజులపల్లె క్రిష్ణచైతన్య, D/o దశరథరామిరెడ్డి, డోర్‌నెం.3/614, రెడ్డినగర్, వైఎస్ఆర్ కాలనీ, ప్రొద్దుటూరు టౌన్. ...వాది

Vs

టక్కోలు శ్రీనివాసులు రెడ్డి, S/o గోపాల్ రెడ్డి, ఎస్‌బివిఆర్ డిగ్రీ కాలేజి లెక్చరర్, ప్రస్తుతం ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా కాలేజి, కడప నివాసం, గోపవరం గ్రామం & మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

దావా సమను

వాది వద్ద నీవు రొఖ్కం అప్పుగా తీసుకుని వ్రాసి యిచ్చిన దావా ప్రామిసరి నోటు బాకీని గురించి నీ పైన పై తెలిపిన కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో నీకు ఏదైనా ఆక్షేపణలు వున్న యెడల 08.12.2025 తేదీన పగలు 10. గం॥30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరై తెలుపుకోవలయును. లేనంతట కోర్టు వారు నీ పరోక్షమున దావాను తీర్మాణించబడును.

సి.సుదర్శన్ రెడ్డి
బి. శ్రీనివాసుల రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 100/2018

1. వై.క్రిష్ణవేణి, W/o లేటు రాంమోహన్ రెడ్డి, హిందూ, 50 సం॥లు, D.No.5/7E, పిఎన్ఆర్ రోడ్డు, యర్రగుంట్ల టౌన్, కడప జిల్లా. & వగైరాలు. ...పిటిషనర్లు/వాదులు

Vs

వై. భార్గవి, డోర్‌నెం.లేటు వీరారెడ్డి, హిందూ, 32 సం॥లు, D.No.4/791, మహాత్మానగర్, ఎర్రగుంట్ల టౌన్, కడప జిల్లా. ...8వ రెస్పాండెంట్/8వ ప్రతివాది

నోటీసు

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన వై.భాగ్యమ్మ గారు గతించినందున ఆమె తరపున వారసులుగా మిమ్ముల ను చేర్చ కోరుచూ మరియు కలిగిన ఆలస్యంను మన్నించకోరుచు I.A.No.254/2023, I.A.No. 255/2025, I.A.No.666/ 2025 నెంబరు పిటిషన్‌లను దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి పిటిషన్‌లలో 8వ రెస్పాండెంటు అయిన మీరు పై కోర్టులో హాజరగుటకు గాను 29.12.2025వ తేదీన వాయి దా ఉంటున్నది. సదరు వాయిదా నాడు పై కోర్టులో ఉద యం 10.30 ని॥ ఘద్దున గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణ లు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్ష మున ఎక్స్‌పార్టీగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 29.12.2025

//By Order of the Court//

జి. శ్రీనివాసులు, B.Com., B.L.,
అడ్వోకేటు, ప్రొద్దుటూరు.

ఎర్రచెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే 'పుట్టా'

చెరువులో లక్ష చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మైదుకూరు ఎర్రచెరువులో బుధవారం ఆయన లక్ష చేప పిల్లలను, బ్రహ్మంసాగర్ లో 8 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ఆర్థికాభివృద్ధిలో చేపల పెంపకం కూడా భాగస్వామ్యమన్నారు. కూటమి ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు, రాష్ట్ర డైరెక్టర్ దాసరి బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనువాసులు, టిడిపి నాయకులు కోన సుబ్బారావు, ఐతా బాబు, వెంకట సుబ్బయ్య, ఆర్.శ్రీనివాసులు, ఆకుల కృష్ణయ్య, ఎరుకలయ్య, పోతులూరు, అక్బర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బాషా టైర్ వర్క్స్ షాపును ప్రారంభిస్తున్న తెలంగాణ వలి

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని టిడిపి మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి పేర్కొన్నారు. స్థానిక హనుమాన్ జంక్షన్ సర్కిల్‌లో బుధవారం బాషా టైర్ వర్క్స్ షాపును తెలంగాణ వలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పరిశ్రమలను పెట్టుకొని, మరికొంత మందికి జీవనోపాధి కల్పించాలని కోరారు. కూటమి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్య తీర్చేందుకు కృషి చేస్తోందన్నారు. మోటర్ వాహనాలు ఎక్కువ కావడంతో టైర్ వర్క్స్ షాపునకు మంచి ఆదరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి సహకార కార్యదర్శి అబ్దుల్ రహిమాన్, టిడిపి నేతలు గౌస్‌బాబా, గౌస్‌పీర్, మాబు, జాకీర్ హుసేన్, పఠాన్ వసీం ఖాన్ పాల్గొన్నారు.

పూల బక్షును పరామర్శిస్తున్న మొడొండు గౌస్ బాబా

టిడిపి నేతకు పరామర్శ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక గాంధీ రోడ్డులో నివాసం ఉన్న టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు పూల అల్లాబక్షును బుధవారం టిడిపి యువనేత మొడొండు గౌస్ బాబా పరామర్శించారు. అల్లాబక్షు ఇటీవల మోకాళ్లకు అపరేషన్ చేయిం చుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకొంటున్నారు. విషయం తెలుసుకున్న మొడొండు గౌస్ బాబా ఆయనను కలిసి పరామర్శించారు. ఆరోగ్య విషయాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యుల చెప్పిన సలహాలు తీసుకొని త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు జాకీరు హుసేన్, మాబు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రామలింగయ్యను పరామర్శించిన ఎమ్మెల్సీ

వేంపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ రామలింగయ్య అనారోగ్యంగా ఉండడంతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి బుధవారం ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ రామలింగయ్య ఇంట్లో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆయనను పరామర్శించి, ఆరోగ్య సమస్యలు కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రామలింగయ్య అందరిని పలకరించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్సీ ప్రశంసించారు. పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, బిటెక్ తనయుడు మారెడ్డి రాంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కూడా రామలింగయ్యను పరామర్శించారు.

రైతుల పరిస్థితి దయనీయం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

కూటమి ప్రభుత్వం రైతులను నిండా ముంచిన ప్రభుత్వమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి పాలనలో రైతుల పరిస్థితి చాలా దయ నీయంగా తయారైందన్నారు. అరటి, చీని, నిమ్మ, మామిడి, మిర్చి, పొగాకు, టమోటా, ఉల్లి, పువ్వులు ఇలా రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉందని విమర్శించారు. సున్నా వడ్డీ పథకానికి సున్నం పెట్టారన్నారు. పావలా వడ్డీ పథకానికి పాడే కట్టారని పేర్కొన్నారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, సబ్సిడీ విత్తనాలు అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రిప్పు ఇరిగేషన్ పథకం నామ మాత్రమేనని తెలిపారు. ప్రతి ఏడాది ప్రతి రైతు కుటుంబానికి రూ.20వేలు ఆర్థికసాయం చేస్తామని మేనిఫెస్టోలో చెప్పి అధికారంలోకి వచ్చాక రూ.6,000 కోత పెట్టారన్నారు.

YERRAGUNTLA MUNICIPALITY

Tender Notice

'e' Procurement Tender Notice No.36/SC SP/2025-26/E1 to 43/SC SP/2025-26/E1, 44/SFC 2017-18 /2025-26/E1, 45/SC SP/2025-26/E1 to 48/SC SP/2025-26/E1,49/KUDA/2025-26/E1 to 54/KUDA/2025-26/E1 , 55/MGF/2025-26/E1& , Dt:03.12.2025.

SC Sub Plan 2025-26 , SFC 2017-18,Municipal General Fund 2025-26 & Kadapa Urban Development Authority -2025-26.

Est.Cost (20 no.of works)	: 137.20 Lakhs
Bid Document Downloading Start Time	: 04.12.2025@ 10.00 AM.
Bid document downloading end date	: 18.12.2025 @ 4.00 PM.
Last date / Time of receipt of Tender	: 18.12.2025 @ 5.00 PM.

Contact: Commissioner, Yerraguntla Municipality - 9000103129. Further details can be seen @ 'e' Procurement market place @ https://tender.apeprocurement.gov.in. Assistant Engineer, Contact No.9966211685. Deputy Executive Engineer, Contact No.7013335972

SD/-P.SESHA PHANI
Commissioner ,
Yerraguntla Municipality.